25 మందికి కళ్లద్దాలు పంపిణీ



కళ్లద్దాలు అందజేస్తున్న సన్యాసిపాత్రుడు, క్లబ్ ప్రతినిధులు

నర్సీపట్నం: నవ్య లయన్స్ క్లబ్, శంకర్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో ఎంపిక చేసిన వారికి మంగళవారం కళ్లద్దాలు పంపిణీ చేశారు. క్లబ్ వారు స్పాన్సర్ చేసిన కళ్ళద్దాలను క్లబ్ ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చింతకాయల సన్యాసిపాత్రుడు, క్లబ్ ప్రెసిడెంట్ గొలుసు శ్రీనివాసరావు, క్లబ్ సెక్రటరీ చైతన్య, సభ్యులు సతీష్, బేతిరెడ్డి విజయ్‌కుమార్ అందజేశారు. మొత్తం 25 మందికి పంపిణీ చేశారు.

ఏటిగైరంపేటలో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరం పరిశీలిస్తున్న స్పీకర్ అయ్యన్న

గొలుగొండ: మాజీ సర్పంచ్ నల్లబెల్లి నూకరాజు వర్ధంతి సందర్భంగా ఏటిగైరంపేటలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు హాజరై శిబిరాన్ని పరిశీలించారు. మాజీ సర్పంచ్ నూకరాజు చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. 26 మంది యువత రక్తదానం చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. టీడీపీ నేతలు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడికి సన్మానం



నారాయణరావును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

మాకవరపాలెం: తూటిపాల పాఠశాలలో ఉపాధ్యాయుడు నారాయణరావు పదవీ విరమణ చేశారు. ఆయనకు హెచ్‌ఎం రాము తోటి ఉపాధ్యాయులు లోవరాజు, సంతోషి ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వీడ్కోలు పలికారు.

కొత్త సంవత్సరం శోభ



ఘాట్‌రోడ్ జంక్షన్‌లో రద్దీగా పండ్లు దుకాణాలు



కె.కోటపాడులో గ్రీటింగ్స్ కొనుగోలు చేస్తున్న చిన్నారులు

మాడుగుల/కె.కోటపాడు: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మార్కెట్లు కళకళలాడాయి. మాడుగుల, కె.కోటపాడు, ఆనందపురం, ఎ.కోడూరులో పండ్లు, మిఠాయి దుకాణాలు రద్దీగా మారాయి. పండ్ల, పూలబొకేల ధరలు అమాంతంగా పెరిగాయి. విద్యార్థులు గ్రీటింగ్స్ కార్డులను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపారు. పలు హోటళ్ల ప్రత్యేక ఆఫర్లతో ఆకర్షించాయి. పలువురు మహిళలు ఇళ్ల ముంగిట రంగవల్లికలు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

400 మంది పేదలకు దుస్తులు పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న జోష్ మిషన్ ప్రతినిధులు

చోడవరం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రావికమతం మండలం ధర్మవరం గ్రామంలో 400 మంది పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. జోష్ మిషన్ ఆధ్వర్యంలో మిషన్ డైరెక్టర్ కె. వర్గీస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్గీస్ మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలన్న ఆశయంతో ధర్మవరంలో జోష్ మిషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. మిషన్ ప్రతినిధులు వసంత, క్రిస్టియానా, డేవిడ్ మార్టిన్, కేథరిన్, మేరీ, తెరిసా, గ్రామ ఉప సర్పంచ్ సింహాద్రి, బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పక్షాన సీపీఎం నిరంతర పోరాటాలు



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు

నర్సీపట్నం: కార్మికుల పక్షాన సీపీఎం నిరంతరం పోరాడుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం జరిగిన సీపీఎం అభినందన సభలో ఆయన మాట్లాడుతూ జిల్లా మహాసభలను జయప్రదం చేసిన పార్టీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లడానికి మహాసభలు దోహదం చేస్తాయన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రుత్తల శంకరరావు, ఈరెల్లి చిరంజీవి, సాపిరెడ్డి నారాయణమూర్తి, ఎల్.గౌరి, రామకృష్ణ, సత్తిబాబు పాల్గొన్నారు.

రోగులకు సకాలంలో వైద్యం అందాలి



కమిటీ సమావేశంలో ఎంపీపీ లక్ష్మి, తదితరులు

మాకవరపాలెం: రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ రుత్తల లక్ష్మి సూచించారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఇక్కడ అందుతున్న సేవలు, వివిధ రకాల పరీక్షలు, సిబ్బందికి సంబంధించిన వివరాలను ఎంపీపీ తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. ఒక అటెండర్ పోస్టుతోపాటు నైట్ వాచ్‌మన్ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వైద్యాధికారి శ్రీవిద్య ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీవో సీతామహాలక్ష్మి, వైద్యాధికారి సీతారామలక్ష్మి పాల్గొన్నారు.

సంపద కేంద్రంలో వానపాముల పెంపకం



వానపాములు వేస్తున్న ఎంపీపీ జయమ్మ, సర్పంచ్ అప్పలనాయుడు

చీడికాడ: అప్పలరాజుపురంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో వానపాముల పెంపకాన్ని ఎంపీపీ జయమ్మ, సర్పంచ్ అప్పలనాయుడు మంగళవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ వానపాముల పెంపకం ద్వారా పంచాయతీలు అధిక ఆదాయం ఆర్జించవచ్చునని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ చుక్కా అప్పలనాయుడు, సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, గ్రామ పెద్దలు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ చాంపియన్‌కు అభినందన



హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావును అభినందిస్తున్న రూరల్ సీఐ రేవతమ్మ

నర్సీపట్నం: రాష్ట్ర అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో సిల్వర్ మెడల్స్ సాధించిన నర్సీపట్నం రూరల్ పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కె.శ్రీనివాసరావును రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ, సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. డిస్కత్రో మంచి ప్రతిభ కనబరిచి మెడల్ సాధించారు. ఫిబ్రవరి 2న కేరళలో జరగనున్న ఆరో జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనున్నాడు. అక్కడ ప్రతిభ కనబరిచి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సీఐ ఆకాంక్షించారు.

వంటషెడ్డు నిర్మాణానికి రూ.20 వేల విరాళం



విరాళం అందజేస్తున్న దాతలు

మాడుగుల రూరల్: ఎం.కోడూరు మోదమాంబ ఆలయంలో వంట షెడ్డు నిర్మాణానికి గ్రామానికి చెందిన కొప్పు చిన్నంనాయుడు, కొప్పు వరహామూర్తి (ఎల్‌ఐసీ) కుటుంబ సభ్యులు రూ.20 వేల విరాళం ఇచ్చారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు, సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావుకు ఈ మొత్తం అందజేశారు. ఎంపీటీసీ ముమ్మిన రమణబాబు, నాయకులు పడాల అప్పలనాయుడు, రాయపురెడ్డి కొండలరావు, శానాపతి కొండలరావు, అనపగడ్డ శ్రీనివాసరావు, పోతిన జగదీష్, కలిమి గోపాల్, మజ్జి ఏసు, పి.చిట్టిబాబు, చింతా వెంకట నారాయణమూర్తి పాల్గొన్నారు.

శేషజీవితం ఆనందంగా సాగాలి



కామేశ్వరరావు దంపతులను సత్కరిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవోలు

చీడికాడ: స్థానిక మండల కార్యాలయంలో పదవీ విరమణ పొందిన సూపరింటెండెంట్ ఎల్.కామేశ్వరరావు దంపతులను దుశ్శాలువాలతో సత్కరించారు. శేషజీవితం ఆనందంగా సాగాలని ఎంపీపీ కురచా జయమ్మ ఆకాంక్షించారు. ఎంపీడీవో శ్యామసుందరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు ఘన సత్కారం



ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులతో సీనియర్ ఇన్‌స్పెక్టర్

చోడవరం రూరల్: ప్రశాంత జీవనాన్ని గడపడానికి ఉద్యోగ విరమణ ఒక తెరచి ఉన్న ద్వారం వంటిదని కేంద్ర సహకార బ్యాంకు చోడవరం శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ కె.గుణసుందరరావు అన్నారు. మంగళవారం స్థానిక బ్రాంచి పరిధిలో ఉద్యోగ విరమణ చేసిన లక్కవరం, గోవాడ పీఏసీఎస్ సీఈవోలు ఎ.సోమునాయుడు, కె.హేమశ్రీనివాస్, బుచ్చియ్యపేట పీఏసీఎస్ స్టాఫ్ ఎస్.రామ సూర్యనారాయణ, పి.అర్జునదేవుడులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. 13 పీఏసీఎస్‌ల సీఈవోలు, సిబ్బంది హాజరయ్యారు.

పీఆర్టీయూ నూతన కార్యవర్గం

చోడవరం రూరల్: పీఆర్టీయూ మండల శాఖకు నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు డి.గోపీనాథ్ ప్రకటించారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం యూనియన్ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షునిగా ఎంవీ స్వామి, ప్రధాన కార్యదర్శిగా కేఎల్ఎన్ గణేశ్వరరావు, మహిళా శాఖ మండల అధ్యక్షురాలిగా ఎం వసుంధరాదేవి, ఇతర కార్యవర్గ సభ్యులను నియమించారు. జిల్లా కౌన్సిలర్లుగా కే త్రినాథరావు, ఏఎల్ ఈశ్వరిలను, కార్యదర్శులుగా బీ కృష్ణారావు, బీ హైమావతి, ఆడిట్ కమిటీ అధ్యక్షునిగా జి.వి.రమణారావులను నియమించారు.



అధ్యక్షుడు స్వామి | మహిళా అధ్యక్షురాలు వసుంధరాదేవి





ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

రోలుగుంట: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఉపాధ్యాయ, విద్యార్థి విభాగాల నుంచి పలు నమూనాలు ప్రదర్శించారు. వీటిని జెడ్పీటీసీ పోతల లక్ష్మీరమణమ్మ, ఎంఈవో పి.జగ్గారావు, కాంప్లెక్సు హెచ్ఎంలు శెట్టి మోహన్, దాడిశెట్టి రమేష్ కుమార్ పరిశీలించారు. ఉత్తమ నమూనాలకు బహుమతులు ఇచ్చారు.

సామాజిక పింఛన్ల పంపిణీ

కె.కోటపాడు: కె.సంతపాలెంలో సామాజిక పింఛన్లను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, డ్వామా పీడీ ఆర్.పూర్ణిమాదేవి మంగళవారం పంపిణీ చేశారు. రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, టీడీపీ మండలాధ్యక్షుడు రొంగలి మహేష్, ఎంపీడీవో ఏఏ సాంబశివరావు, సూపరింటెండెంట్ అప్పలరాజు, సబ్బవరపు రామునాయుడు, చల్లా తులసీ పాల్గొన్నారు.



కె.సంతపాలెంలో పింఛన్ నగదు అందిస్తున్న ఎమ్మెల్యే బండారు, పీడీ పూర్ణిమాదేవి

మాడుగుల రూరల్: స్పౌజ్ కోటాలో భర్త చనిపోతే భార్యకు పింఛన్ మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ కోటాలో మండలంలో 14 మందికి మంజూరయ్యాయి. కె.జె.పురంలో శరగడం నర్సయ్యమ్మ అనే వితంతువుకు ఎంపీటీసీ సభ్యుడు భీశెట్టి శ్రీనివాసరావు అందజేశారు. మండలంలో మధ్యాహ్నం 2 గంటలకు 95 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేశారు.









ఆధునిక వైద్య సేవలకు నిలయాలు.. నర్సీపట్నం, చోడవరం వైద్యశాలలు

Advt. Spl. Feature



అందుబాటులో కార్పొరేట్ వైద్య సేవలు



ఏరియా ఆస్పత్రి

నర్సీపట్నం: ఉమ్మడి జిల్లాలో నర్సీపట్నం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. గతంలో ఏ ఆపద వచ్చినా విశాఖ వెళ్లాల్సి వచ్చేది. ఈ నేపథ్యంలో మెడికల్ హబ్‌గా మారిన నర్సీపట్నానికి పెద్ద దిక్కుగా ఉన్న ఏరియా ఆస్పత్రితోపాటు ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటళ్లు అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. ఐదు రోడ్లు జంక్షన్‌లోని శ్రీలలిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో స్టెమ్సెల్స్ థెరపీ, పీఆర్పీ, కీహోల్ సర్జరీ, ఐఎంఐఎల్ నెయిలింగ్ సేవలతో పాటు చర్మవ్యాధులకు అధునాతన టెక్నాలజీతో వైద్యులు సూర్యనారాయణ, శ్రీదేవి, శృతి వారిచే వైద్య సేవలు అందిస్తున్నామని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు హనుతేజ తెలిపారు. శ్రీ హర్ష ఎమర్జెన్సీ కేర్ యూనిట్ ద్వారా గుండె, లివర్, ఊపిరితిత్తులు, లివర్‌కు సంబంధించి వైద్య సేవలందిస్తున్నామని డాక్టర్ హర్ష తెలిపారు. శ్రీనివాస క్లినిక్ ద్వారా పేదలకు ఉచిత సేవలు, తక్కువ ఫీజుతో వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ రాయపురెడ్డి శ్రీనివాస్ తెలిపారు. వి.వి.ఎస్.నర్సింగ్‌హోమ్ ఎముకలు, డెంటల్ సేవలు అందిస్తున్నామని డాక్టర్ రాజు, అలేఖ్య దివ్య తెలిపారు. పాయకరావుపేట హైమ నేత్రాలయం డాక్టర్ ప్రసాద్ కంటి సంబంధించిన అన్ని సర్జరీలు ఆరోగ్యశ్రీ ద్వారా అందిస్తున్నారు. జనని తల్లి, పిల్లల ఆస్పత్రిలో తల్లిబిడ్డలకు సురక్షితమైన వైద్య సేవలు అందిస్తున్నామని వైద్యులు శ్రీకాంత్, వందన తెలిపారు. అభినవ్ నర్సింగ్ హోమ్‌లో ప్రసూతి సేవలు అందిస్తున్నామని మత్తు వైద్యనిపుణులు మల్లికార్జున్‌రావు, స్త్రీ వైద్య నిపుణులు పద్మిని తెలిపారు, అమ్మ హాస్పిటల్‌లో ఎండోస్కోపి, కొలనోస్కోపీ సేవలు అందిస్తున్నామని జనరల్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ రాజు తెలిపారు. రాజు దంత వైద్యశాల ద్వారా అధునాతన సేవలందిస్తున్నామని డాక్టర్ రాజు తెలిపారు. శ్రీకర్ స్కాన్స్ దయాగ్నస్టిక్‌లో టీఎంఆర్ స్కాన్, 32 స్లైస్ సిటీస్కాన్, 3డి, 4డి అల్ట్రాసౌండ్ స్కానింగ్‌తోపాటు ఈసీజీ సేవలందిస్తున్నామని డాక్టర్ మహేష్ తెలిపారు. సాయి వెంకట నర్సింగ్ హోమ్‌లో స్త్రీలకు సంబంధించిన అన్ని రరాల ఆపరేషన్లు, జనరల్ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్లు ఎ.జె.ఎన్. ప్రసాద్, కె.చేతన తెలిపారు. ఈ నెల 5న డాక్టర్ సుధాపద్మశ్రీ ఆధ్వర్యంలో ఉచిత సంతాన సాఫల్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు.

















